## అంతర్జాతీయ లయన్స్‌క్లబ్ గ్రాడ్యుయేట్ సర్టిఫికేట్ అందుకున్న కళ్యాణదుర్గం పగడాల మల్లికార్జున

**-విశాఖపట్నంలో 3 రోజుల పాటు లయన్స్‌క్లబ్ అంతర్జాతీయస్థాయి శిక్షణా కార్యక్రమం**

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



గ్యాడ్యుయేట్ సర్టిఫికేట్‌ను అందుకుంటున్న కళ్యాణదుర్గం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పగడాల మల్లికార్జున

విశాఖపట్నం సముద్రతీరాన ర్యాడీసన్ ఫైవ్ స్టార్ హోటల్‌లో రీజినల్ లయన్స్‌క్లబ్ లీడర్ షిప్పు ఇన్స్టిట్యూట్ నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేసుకుని, లయన్స్ క్లబ్ గ్రాడ్యుయేట్ వేడుకల్లో కళ్యాణదుర్గం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పగడాల మల్లికార్జున ప్రముఖ ఇండియన్ టాప్‌మోస్ట్ ట్రైనర్స్ డివిఎస్ రాజు, రవితనూజ,అనీషాజెస్వాల్ చేతుల మీదుగా గ్రాడ్యుయేట్ సర్టిఫికేట్‌ను అందుకున్నారు.ఈ సందర్భంగా అయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ విశాఖపట్నంలోని ఫైవ్‌స్టార్ హోటల్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన రెసిడెన్సియల్ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 110 మంది లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారని, వీరందరికీ ఉదయం 5 గంటల నుండి రాత్రి 10గంటల వరకూ ఇండియా టాప్‌మోస్ట్ ట్రైనర్లు లయన్స్‌క్లబ్‌లో చేరాలిసన అవశ్యకతలను, లయన్స్‌క్లబ్ ద్వారా సమాజానికి సేవ చేసే అవకాశాలను, వ్యక్తిగతంగా కూడా జీవితంలో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం వ్యక్తిగతంగానే కాకుండా సమాజానికి కూడా సేవ చేసేందుకు నూతనోత్సాహాన్ని కల్గించేలా అద్భుతంగా ఉందని తెలిపారు. శిక్షణ అనంతరం నిర్వహించిన గ్రాడ్యుయేట్ వేడుకల్లో ప్రత్యేక దస్తుల్లో లయన్స్ గ్రాడ్యుయేట్ సర్టిఫికేట్‌ను దేశంలోనే టాప్ మోస్ట్ ట్రైనర్ల చేతుల మీదుగా అందుకోవడం అనందంగా ఉందని తెలిపారు.

## కల్యం గ్రామంలో ఇంటింటికి తమ్ముళ్ల ప్రచారం

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో తమ్ముళ్ల ప్రచారం

వంద రోజులు పూర్తి చేసుకున్న మంచి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులని ఇది మంచి కూటమి ప్రభుత్వాన్ని ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు నాగళ్లి రాజు, తెదేపా నాయకుడు కల్యం తిప్పేస్వామిల ఆధన్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. శనివారం డి.హీరేహాళ్ తోపాటు కల్యం గ్రామంలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడిచాయని, కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించారని వారు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు సీఎం శ్రీకారం చుట్టి వృద్దులకు, వికలాంగులకు, ఇతర అర్హులైన వారికి పెంచిన ఫించన్ల సొమ్మును అందించి వారందరి మన్ననలు పొందిన ఘనత చంద్రబాబుకే దక్కిందని వారు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీరాములు, తిప్పేస్వామి, కనిగిరి వన్నూరుస్వామి, పంచర్‌షాప్ గంగన్న, ఈఓపిఆర్డీ నాగభూషణ, ఆయా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నబిడ్డను విక్రయించిన తల్లి...

రాయదుర్గం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



విక్రయించిన మగబిడ్డ...

పట్టణంలోని కణేకల్లు రోడ్డు నివాసం ఉంటూ కుటుంబ సభ్యుల నిరాధారణకు గురైన ఓ తల్లి కన్నబిడ్డను విక్రయించిన సంఘటన శుక్రవారం రాత్రి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వైద్యఆరోగ్యశాఖ అధికారుల పర్యటనలో తల్లివద్ద బిడ్డ కనిపించకపోవడంతో తల్లిని ప్రశ్నించారు. దీంతో తల్లి సరైన సమాదానాలు చెప్పడంతో విచారణ జరిపిన వైద్యఆరోగ్యశాఖ ఐసిడిఎస్ అధికారులకు తెలిపారు. రాజు అనే వ్యక్తికి మగబిడ్డను విక్రయించినట్లు నిర్ధారించారు. పోలీసులు సహకారంతో పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి బిడ్డను ఇచ్చేయాలని చెప్పడంతో శుక్రవారం రాత్రి బిడ్డను ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి, సిడబ్లుసి కోఆర్డీనేటర్లకు అప్పగించారు. బిడ్డను స్వాదీనం చేసుకున్న అధికారులు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల పర్యావేక్షణలో ఉంచారు. తన బిడ్డను విక్రయించలేదని తల్లి చెప్పగా ఆమెపై నమ్మకం కుదరని ఐసిడిఎస్ అధికారులు తల్లి బిడ్డను శుక్రవారం సిడబ్లుసి సెంటర్‌కు పంపి తల్లికి కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు సిడిపిఓ పద్మావతి తెలియజేశారు.

## వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంతను సన్మానించిన రాళ్ల తిమ్మారెడ్డి

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న రాళ్ల తిమ్మారెడ్డి

అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షుడిగా నియమితులైన అనంత వెంకటరామిరెడ్డిని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గొడిశెలపల్లి రాళ్ల తిమ్మారెడ్డి శనివారం ఉదయం కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ నేపథ్యంలో అనంతపురంలోని జిల్లా పార్టీ అధ్యక్షులు అనంతవెంకటరావమిరెడ్డి తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులుకి శుబాకాంక్షలు తెలియజేసూనత భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పధవులు స్వీకరించాలని తెలిపారు.

## ఎస్సైకి ఘన సన్మానం

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



ఎస్సైని సన్మానిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఈశ్వరయ్యను శనివారం పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గోనబావి గ్రామానికి చెందిన బి. ఆనంద్, పి.మాంతేష్, బి.గోవిందు, కె. మల్లేష్, గుమ్మఘట్ట రామాంజి, ఓబులేష్ తదితరులు ఎస్సైని కలిసి శాలువా వేసి పూమాలతో ఘనంగా సన్మానించారు.

## గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ పంచాయితీలకు నిధులు ఇచ్చాం..

**- ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులు**

**- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని**

శెట్టూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు చేరువగా ఉండి ప్రజా పాలనతో వంద రోజులు పూర్తి చేసుకున్నందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అనంతపురం జిల్లా శెట్టూరు మండల బొచ్చుపల్లి గ్రామంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పాంప్లేట్లను విడుదలచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు గ్రామ సచివాలయాల పేరుతో గ్రామ పంచాయితీలకు నిధులు ఇవ్వకుండా మొండి చేయి చూపారని, నేడు 100 రోజుల్లోనే పంచాయితీలకు నిధులు ఇచ్చి గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అన్నారు. ఇప్పటికే చాలా చోట్ల వైసీపీ నాయకులు పంచాయితీ నిధులను నొక్కేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో పంచాయితీ సర్పంచులకు మొండి చేయి చూపితే కూటమి ప్రభుత్వం వైసిపి సర్పంచులు ఉన్నా కూడా నిధులు ఇచ్చారు. ఎంతో నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను కూటమి ప్రభుత్వం నిలుపుకుంటూ ముందు సాగుతోందన్నారు.

**రైతులకు ఉలవలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని :** సాగు చేసిన రైతులకు సబ్సిడి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యామ్నాయ పంట విత్తనాలు ఉలవలను పంపిణీ చేసి, కౌలు రైతులకు ధృవీకరణ పత్రాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అందజేశారు.

## 5వ రోజు స్వచ్ఛతహి కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



స్వచ్ఛతహి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్ విజిఎం ప్రభుత్వ డిగ్రీ ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతహీ సేవా 5వ రోజు పట్టణంలోని ప్రధాన కూడలిలో టి సర్కిల్, ప్రధాన వీధుల గుండా ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు చీపుర్లు, చేతపట్టి ప్లాస్టిక్ పేపర్లు, చెత్తను, కసువును ప్రధాన రహదారులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు స్వచ్ఛతహీ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రజలను చైతన్య వంతం చేసే కార్యక్రమాలను పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత భారత్, ప్రజలందరూ ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా పలు అవగాహన కార్యక్రమాలు ర్యాలీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కె.శ్రీధర్, డాక్టర్ కె.రవిశంకర్, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

## గిరినాథ్‌స్వామికి ప్రత్యేక పూజలు

బెలుగుప్ప, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



వంకనుంచి జల్దికి తీసుకొస్తున్న స్వామి

మండల పరిధిలో ఎర్రగుడి గ్రామంలో గిరినాథస్వామి దేవాలయంలో గిరినాథ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆ రగామానికి చెందిన భక్తాదులు వంక వద్దకు వెళ్లి గంగాజలాన్ని కలిశంతో తీసుకొచ్చి స్వామివారికి పూనకం రావడం వల్ల ధనియాల పంట, పప్పుశనగ, కందిపంట లాంటివి భాగా పండుతాయని గ్రామ ప్రజలకు తెలిపారు. అందులోభాగంగా వచ్చిన భక్తాదులందరూ స్వామివారిని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆ స్వామివారి దేవాలయంలో వచ్చిన భక్తాదులందరికీ అన్నదనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## తిరుమల ప్రసాద లడ్డు కల్తీనీ నిగ్గు తేల్చాలి

కణేకల్లు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



వినతిపత్రం అందిస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కోట్లాది మంది భక్తులు దేశం ఎల్ల మహా పవిత్రంగా ప్రసాదంగా తీసుకుని లడ్డులో కొందరు దుర్మార్గులు కల్తీ చేసి అపవిత్రం చేశారని, వీరిని కఠినంగా శిక్షించాలని కణేకల్లు విశ్వహిందూ పరిషత్ డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నానిర్వహించి తహసీల్దార్ ఫణికుమార్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కణేకల్లు విశ్వహిందు పరిషత్ ఉపాధ్యక్షులు దత్త తిప్పేస్వామి మాట్లాడుతూ భారతదేశంలోనే కుల మతాలకు అతీతంగా రాష్ట్రాలకు, ప్రాంతాలకు, కుల మతాలకు అతీతంగా దర్శించుకునే ఏకైక భగవానుడు తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడు అన్నారు. మరి కోట్లాది మంది పూజించే ఆ దేవాలయంలో మహా ప్రసాదంగా స్వీకరించే లడ్డులో జంతువుల అవశేషాలను కలిపారని స్వాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారని అన్నారు. ఇలాంటి దుర్మార్గం మైన చర్యలను విశ్వహిందు పరిషత్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యకు పాల్పడిన ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని, ఇలా శిక్షించినప్పుడే ఇలాంటివి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు విశ్వహిందు పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడాపోటీలు

గుత్తి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



క్రీడాపోటీల ముగింపులో పాల్గొన్న టీచర్లు

గుత్తి పట్టణంలోని ఎల్ఎం ఫుట్‌బాల్ మైదానం లో గత రెండు రోజులుగా హైస్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడాపోటీలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా అండర్-14, అండర్-17 బాలబాలికలకు వేర్వేరుగా క్రీడాపోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారు నియోజకవర్గం స్థాయిలో 26,27 తేదీల్లో గుంతకల్లులో జరిగే పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కో ఆర్డినేటర్ సరోజ, ఫిజికల్ డైరెక్టర్ పుష్పరాజ్, హెచ్ఎం కిరణ్, టీచర్లు సాల్మాన్ సుప్రీం, దాదాఖలందర్, విష్ణుమూర్తి, చంద్రకళ, కళ్యాణి, ఉమాభారతి, టిడిపి పట్టణాధ్యక్షులు ఎంకె చౌదరి, మాజీ అధ్యక్షులు కోనంకి కృష్ణ, టార్జెంట్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్న ప్రభుత్వం టిడిపి....ఎమ్మెల్యే కాలవ



ఇది మంచి ప్రభుత్వం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు...

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని జుంజిరాంపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వన్నూరుస్వామి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు, రైతులకు, ఉద్యోగస్థులకు తీరని అన్యాయం చేసిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలో నెట్టిందని, వృద్దులు, వికలాంగులు తదితరులకు ఫించన్లు కూడా సక్రమంగా అందకపోవడం మరియు డిఎస్సీ విద్యార్థులకు టీచర్ పోస్టులు కూడా భర్తీచేయలేని నిరంకుశ ప్రభుత్వం పరిపాలించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అన్ని విధాలుగా ఆలోచించి ప్రతి రంగంలోను మంచి జరిగేటట్లు కృషి చేశారని, ఆడప పిల్లలకు నెలకు రూ.1500, దీపం పథకం ద్వారా మూడు సిలెండర్లు, ఇంచన్ దారులకు ఫించన్లు రెట్టింపు తదితర అంశాలపై దృష్టిసారించి న్యాయం చేకూర్చారని, 100రోజుల్లోనే రాష్ట్ర ప్రజా నీకం మెచ్చుకునే నాయకుడిలా పేరు తెచ్చుకున్నారని, మనమందరం ఆయన్ని మరింతగా ఆదరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రంగనాయకులు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎంఆర్ఎఫ్ హనుమంతు, జనసేన నియోజకవర్గం అధ్యక్షుడు మంజునాథగౌడ్, సర్పంచులు రాజశేఖర్, వన్నూరప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు లచ్చన్న చౌదరి, వీరేష్‌స్వామి, కదరంపల్లి రాజశేఖర్, యాదవ మండల సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, జిలాన్ తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంద రోజుల పాలనపై ఇంటింటా టిడిపి నాయకుల ప్రచారం



వంద రోజుల పాలనపై స్టిక్కర్లు అందచేస్తున్న తేదేపా నాయకులు

లేపాక్షి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనపై మండల కేంద్రమైన లేపాక్షిలో శనివారం టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తూ కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వంద రోజులు పూర్తి చేయడం జరిగిందన్నారు. వంద రోజుల పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిని ఇంటింటా వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న సూపర్‌సిక్స్ పథకాలను వంద శాతం అమలు జరుగుతోందన్నారు. వైసిపి ప్రభుత్వంలో కేవలం నాయకులు, కార్యకర్తలకు మాత్రమే పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పాలనలో అర్హులందరికి పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. అర్హులైన వారందరికి పథకాలు అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా చోళసముద్రంలో కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రోడ్లపై వస్తున్న మురుగునీటిని కాలువలోకి మళ్లించారు. పలుచోట్ల కూరుకపోయిన మురుగుకాలువలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, షెక్షావలి, డైరీ శ్రీరామప్ప, అంగడి అంజి, బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, జనసేన మండల కన్వీనర్ బాలాజీ, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి - ఎస్ఐ

చిలమత్తూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా వుండాలని ఎస్ఐ మునీర్ అహమ్మద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం సైబర్‌నేరాలు, ఈవ్‌టీజింగ్, తదితర వాటిపై ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరూ ఈవ్‌టీజింగ్‌కు పాల్పడరాదన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. సైబర్ క్రైం 1930పై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థులు రోడ్డు భద్రతనియమాలు పాటించాలని ఎస్ఐ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచి ప్రభుత్వాన్ని మంచి మనస్సుతో ఆశీర్వదించండి

తాడిమర్రి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ దృశ్యం

రాష్ట్ర ప్రజల సంక్షేమం దృష్ట్యా వారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రకటించి వరుస క్రమంలో మంజరు చేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని మంచి మనస్సుతో ఆశీర్వదించాలని టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష అన్నారు. శనివారం తాడిమర్రి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరిస్తూ స్టిక్కర్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ, ఆర్టిసి ఉచిత ప్రయాణం, తదితర కార్యక్రమంలు కూడా ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పక్కీరారెడ్డి, బేల్దారి నాగేంద్ర, శ్రీనివాసులు, వినోద్, వెంకటేష్, గంగాధర్, భాస్కర్‌గౌడ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమాదేవి, నగేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నిడిగల్లులో..** కాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామంలో సర్పంచు భూషణ్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్ల ప్రభుత్వ పనితీరును వివరిస్తూ వైకాపా బూటకపు మాటలను నమ్మరాదని చంద్రబాబు ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.

## వైసిపి నేత సతీమణికి నివాళులు

హిందూపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న వేణురెడ్డి, తదితరులు



శ్రద్ధాంజలి ఘటిస్తున్న కొండూరు వేణుగోపాల్‌రెడ్డి

లేపాక్షి మండలంలోని కొండూరులో ఏడిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్, వైసిపి సీనియర్‌నేత బ్రహ్మానందరెడ్డి సతీమణి సరళమ్మ బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ నవమన్వయంకర్త కొండూరు వేణు గోపాల్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కెటి శ్రీధర్‌లు గ్రామానికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బ్రహ్మానందరెడ్డి కుటుంబీకులను ఓదార్చే ప్రయత్నం చేశారు. చౌళూరు నుండి వైసిపి నాయకులు మధుమతిరెడ్డి, తదితరులు కూడా శ్రద్ధాంజలి ఘటించారు.

## బాలాజీ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

స్థానిక బాలాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప నేతృత్వంలో విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యం చేకూరుతుందని ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని వీరభద్రప్ప సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒలు ప్రియాంక, సుప్రియ, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవం

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



పల్లకి సేవ దృశ్యం

పట్టణంలోని శ్రీపేట వెంకటరమణస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా వైభవంగా ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్టుకు విశేష అభిషేకాలు, అలంకారాలు చేశారు. తదుపరి ఆలయం చుట్టూ పల్లకి సేవలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు విహరించారు. ఈ కార్యక్రమంలో భగీరథీ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## 100 సమాచారంతో మహిళ క్షేమం

**-ఆత్మహత్యకు యత్నించిన వైనం**

హిందూపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



మహిళను తరలిస్తున్న పోలీసులు

కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెందిన మహిళ రైలు పట్టాలపై ఆత్మహత్య కోసం ప్రయత్నిస్తుండగా 100కు సమాచారం రావడంతో హుటాహుటిన పోలీసులు అక్కడికి వెళ్లి ఆమె ప్రాణాలు కాపాడారు. అనంతపురంలోని పాతూరుకు చెందిన వీరాచారి భార్య శాంతమ్మ కుటుంబ తగాదాల కారణంగా నాలుగు రోజుల క్రితం హిందూపురంలోని బంధువుల ఇంటికి వచ్చింది. ఈ క్రమంలో ఆమె రైలు కిందపడి చనిపోవాలని నిర్ణయించుకుంది. రైలు పట్టాలపై నడిచి వెళుతుండగా డయల్ 100కు సమాచారం రావడంతో స్థానిక టూటౌన్ పోలీసుస్టేషన్ సిఐ కరీం పోలీసులకు హుటాహుటిన ఆ స్థలానికి పంపించారు. శాంతమ్మను ప్రాణాలతో కాపాడి అక్కడి నుండి సురక్షితంగా బంధువులకు అప్పగించారు. మహిళ ప్రాణాలు కాపాడడంలో తక్షణమే స్పందించిన సిఐ కరీం, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్‌పి రత్న అభినందించారు.

## అభివృద్ధిలో మండల పరిషత్‌దే కీలక పాత్ర..సమన్వయంతో ముందుకు సాగండి

**-ఎంపిడిఒ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా డిప్యూటి సిఇఒ**

గోరంట్ల, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటి సిఇఒ

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల పంపిణీలో మండల పరిషత్‌దే కీలకపాత్ర అని అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పనిచేస్తేనే అది సాధించగలమని ఉమ్మడి జిల్లా డిప్యూటి సిఇఒ, ఇది మంత్రి ప్రభుత్వం ప్రోగ్రాం గోరంట్ల మండల ఇన్‌చార్జ్ లలితాబాయి పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలకు డిప్యూటి సిఇఒ విచ్చేసిన నేపథ్యంలో పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా, ఎఒ సూర్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ నవీన్, జూనియర్ అసిస్టెంట్ నిరంజన్‌రెడ్డి, టైపిస్టు సతీష్‌లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు విషయాలపై చర్చించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో హరినాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలవురికి సైబర్ క్రైమ్ నకిలీ సందేశాలు

కంబదూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



ప్రజల సొమ్మును కొల్లగొట్టేందుకు సైబర్ క్రైమ్ నేరగాళ్లు రోజుకో కొత్త మ ఓసాలతో ముందుకొస్తున్నారు. బ్యాంక్ తరహాలో నగదు జమ చేసినట్లు ప్రజల (చరవాణి) సెల్‌ఫోన్‌కు నకిలీ సందేశాలను పంపిస్తూ ఖాతాలో ఉన్న మ్మును కొట్టేసేందుకు సైబర్ క్రైమ్ కేటుగాల్లు ప్రజలను బోల్తా కొట్టిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే కంబదూరు మండలంలోని కొంత మంది ప్రజలకు, ఉద్యోగులకు వాట్సాప్ ద్వారా నకిలీ సందేశాలను పంపించినట్లు వారు శనివారం మీడియాకు తెలిపారు. ప్రధానంగా మరొక వ్యక్తికి నేను పోలీస్ అధికారిని మీ వాట్సాప్ గ్రూపులను పంపించండి అంటూ సందేశాలు వచ్చినట్లు తెలియజేశ్యారు. ఇదే విషయమై మండల ఎస్సై ఆంజినేయులును వివరణ అడగగా ప్రజలంతా సైబర్ క్రైం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలియజేశ్యారు. సెల్‌ఫోన్‌లకు వచ్చే నకిలీ సందేశాలను తెరవ కూడదని ఆయన ప్రజలకు సూచించారు. అంతేకాకుండా ఎవరైనా మోసపోయినట్లు గుర్తిస్తే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930 నెంబర్‌కు ఫోన్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

# మండలంలో 3.25 కోట్ల సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

- నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం ఎమ్మెల్యే పరిటాల సునీత.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే.



ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను విడుదల చేస్తున్న దృశ్యం



మొక్కలు నాటుతున్న దృశ్యం

**అనంతపురం రూరల్,సెప్టెంబర్21(ప్రభాతవార్త):**
గత వైసిపి పాలనలో ఆరాచకలు చూసిన ప్రజలు వంద రోజులుగా మంచి పాలన చూస్తున్నారని,అదే విధంగా రాప్తాడు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగడం జరుతుతందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలం శనివారం కురుకుంట,కక్కలపల్లికాలనీ,పాపంపేట,ఆకుతోటపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులు,టిడిపి.జనసేన,బిజెపి నాయకులతో కలసి పర్యటించి గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి వందరోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామాలోని ప్రజలు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడంతో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. మండలంలోని కురుకుంట పంచాయితీలో రూ.28 లక్షలు,పాపంపేట పంచాయితీలో రూ.1కోటి 56 లక్షలు,కక్కలపల్లికాలనీ పంచాయితీలో రూ.43 లక్షలు,ఆకుతోటపల్లి పంచాయితీలో రూ.98 లక్షలతో సిసి రోడ్లు ఏర్పాటుకు భూమి పూజ చేశారు.పాపంపేట పంచాయితీ బసవతారక నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిటాల కుటుంబం అంటే అభివృద్ది అభివృద్ది అంటే పరిటాల కుటుంబమే అని ప్రజలందరు గుర్తు పెట్టుకోవడం జరిగిందని పరిటాల కుటుంబం ఏదైన మాట ఇచ్చిందంటే ఆ మాట తప్పకుండా నేరవేర్చడం జరుగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఏమి అభివృద్ది పనులు చేశారో చెప్పుకోవడానికి ఒక్కటీ లేవని కాని ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పాడి వందరోజులు అయిందని ఈ వందరోజుల్లో ఏమి అభివృద్ది పనులు చేశామో చెప్పడానికి ప్రజలే సిద్దంగా ఉన్నారన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నా.మెగా డీఎస్సీ,అన్నా క్యాంటీన్లు,ల్యాండ్ టైటీలింగ్‌యాక్టు రద్దు, విజయవాడ వరదలను ఎదుర్కోని ప్రజలందరికి అండగా నిలవడం జరిగిందన్నారు. అదే విధంగా మాజీ సిఎం జగన్ అధికారంలో ఉండగా అనేక పాపాలు చేశారని అందులోను తిరుమల లడ్డూని కలుషితం చేయడం జరిగిందని తిరుమల లడ్డూని కలుషితం చేసిన మాజీ సిఎం జగన్‌ను వదిలే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి పామురాయి రఘు,రాగే మురళికృష్ణ, రాచానపల్లి ఎంపిటిసి కృష్ణారెడ్డి,మాజీ కన్వీనర్లు జయకృష్ణా, లక్ష్మి నారాయణ,నాయకులు నారాయణస్వామి, కోండన్న,బిల్లా నాగరాజు, బద్దెల మంజునాథ్, పూత్తా ఎర్రిస్వామి,బుల్లెట్‌రఫి, బండిఈశ్వరయ్య, కుళ్లాయి బాబు, పసల ఆదినారాయణ,సర్పంచులు, ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, తహశీల్దార్ మోహన్‌కుమార్,ఎంపిడిఓ వై.పుల్లయ్య, ఈఓఆర్‌డి దామోధర్‌రెడ్డి,పంచాయితీ కార్యదర్శులు యు.హిదయతుల్లా,అశోక్‌బాబు, మహమ్మద్ రఫి, మండల అధికారులు శ్రీనివాసులురెడ్డి,చంద్రకళ, అంజినేయులు, వెంకటస్వామి, శశికళ,శివకుమార్‌రెడ్డి,సచివాలయ ఉద్యోగులు, నాయకులు,కార్యకర్తలు,మహిళాలు,పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పై మండిపడ్డ సిమెంట్ పోలన్న

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న సిమెంట్ పోలన్న

అనంతపురం అర్బన్ మాజీఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మీడియా సమావేశంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై చేసిన విమర్శలపై తెలుగుదేశం పార్టీ బిసి సెల్ నగర అధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లోనే 100 పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానిదన్నారు. పింఛన్ పథకాన్ని ఒకేసారి రూ.4వేలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబుదే అన్నారు. అలాగే ప్రభుత్వం రాగానే డిఎస్సీపై తొలి సంతకం చేసి వేల ఉద్యోగాలకు శ్రీకారంచుట్టిందన్నారు. పేదవాడికి రూ.5లకే అన్నం పెడుతున్న అన్నా క్యాంటీన్ల ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు చేశారన్నారు. మీ ఐదేళ్ల వైసీపీ హయాంలో ఏమీ చేసింది లేదన్నారు. అనంతలో ఒకేసారి నాలుగు అన్నా క్యాంటీన్లను ప్రారంభించారని, డ్రైనేజీలను శుభ్రం చేయిస్తూ.. అనంతను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ముందుకెళ్తున్నారన్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక లేనిపోని విమర్శలు చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే అనంతకు హితవు పలికారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత



స్వచ్ఛతహీ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
స్వచ్చతహీ సేవా కార్యక్రమంలో భాగంగా అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర, కళాశాల ఎన్ఎస్ఎస్ 1, 3, 4, 5 యూనిట్ల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వరకు నిరంతరం స్వచ్చత హీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాలలో పిచ్చి మొక్కలను తొలగించి చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర యూత్ వాలెంటీర్లు వెంకటేష్, సాయినాథ్, రెడ్యానాయక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, సోమశేఖర్, విజయలక్ష్మి, బాలాజీ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లేదాళ్ల రాజేశ్వర రావుకు విమలాశాంతి కవితా పురస్కారం

**అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో**



లేదాళ్ల రాజేశ్వర రావు

రెండు తెలుగు రాష్ట్రాల సాహిత్య లోకంలో ప్రతిష్టాత్మకమైన విమలా శాంతి కవిత పురస్కారం-2024ను న్యాయ నిర్ణేతల నిర్ణయం మేరకు ఈ సంవత్సరం అమ్మకు ఓ జత చెప్పులు కొనాలి అనే కవితా సంపుటి రచయిత, మంచిర్యాల జిల్లా లక్షటిపల్లి గ్రామ వాస్తవ్యుడు లేదాళ్ల రాజేశ్వరరావును ప్రకటిస్తున్నాం అని అనంతపురానికి చెందిన విమల శాంతి సాహిత్య సేవా సమితి అధ్యక్ష కార్యదర్శిలు శాంతి నారాయణ, ఉప్పరపాటి వెంకటేశులు ఒక ప్రకటనలో తెలియజేశారు. విమలా శాంతి సాహిత్య పురస్కార వ్యవస్థాపకురాలు విమల వర్ధంతి రోజు అయిన ఈ ఏడాది అక్టోబర్ 20వ తేది అనంతపురంలో జరిగే సాహిత్య సభలో ఇందుకు సంబంధించి పురస్కారంతోపాటు రూ.10వేలు నగదును అందజేసి, పురస్కార గ్రహీతను ఘనంగా సత్కరిస్తామని వారు తెలియజేశ్యారు. న్యాయ నిర్ణేతలైన ఆచార్య చల్లాపల్లి స్వరూపరాణి(కోస్తా), బెల్లంకొండ ప్రసేన్( తెలంగాణ), తూముచెర్లరాజారాం(రాయలసీమ) వారు ధన్యవాదాలు తెలిపారు.

## బికాం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
అనంతపురంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో శనివారం చేరిన బి.కాం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగపు అధ్యాపకులు జి.శేఖర్, ఎం.వెంకటస్వామి, డా. ప్రభాకర్‌రెడ్డి, సి.సుమంగలి, బి.శార్మిల రమణయ్య, పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతకు స్వాగతం పలికిన టిడిపి నాయకుడు మంజు



ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్చాం అందజేసి స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకుడు మంజు.

**అనంతపురం రూరల్,సెప్టెంబర్21(ప్రభాతవార్త):**
అనంత రూరల్ మండలం కురుకుంట పంచాయితీలో టిడిపి నాయకులు,అధికారులు సిసి రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విచ్చేయడంతో ఆమెకు రాచానపల్లి టిడిపి నాయకుడు మంజు మండల,స్థానిక నాయకులతో కలసి పుష్పగుచ్చాం అందజేసి స్వాగతం కలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పరిటాల సునీత రూ.25 కోట్ల నిధులు మంజురూ చేసి ఆ నిధులతో వివిధ గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేయడం ఎంతో ఆనందం అన్నారు. రాష్ట్రంలో పేదల మంచి కోరే ప్రభుత్వం రావడం ప్రజలు చేసుకున్న పుణ్యమన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

కార్మికులకు తెలియజేసిన పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.



పరిసరాలను పరిశీలిస్తున్న పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.

**అనంతపురం రూరల్,సెప్టెంబర్21(ప్రభాతవార్త):**
అనంత రూరల్ మండలం కురుకుంట పంచాయితీలోని వీధులు ప్రతిరోజు శుభ్రం చేస్తు పంచాయితీలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయితీ కార్మికులకు కార్యదర్శి యు.హిదయతుల్లా తెలియజేశారు. కురుకుంట పంచాయితీ లోని వైఎస్సాఆర్ కాలనీలో శనివారం కాలనీలోన వీధులను ఏఎన్ఎం,సచివాలయ ఉద్యోగులు,పంచాయితీ కార్మికులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు ఆనారోగ్యం బారినపడకుండా తగు చర్యలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు పంచాయితీలో ప్రతి రోజు డ్రైనేజీ కాలువలు కార్మికులతో శుభ్రం చేయించి కాలువలపై బ్లీచింగ్ పౌడర్‌ను వేయించి,పరిసరాలను పరిశుభ్రం ఉంచడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతకు స్వాగతం పలికిన ఎంఆర్‌పిఎస్ నాయకుడు రమణ

**అనంతపురం రూరల్,సెప్టెంబర్21(ప్రభాతవార్త):**



ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్చాం అందజేసి స్వాగతం పలుకుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకుడు రమణ.

అనంత రూరల్ మండలం కురుకుంట పంచాయితీలో టిడిపి నాయకులు,అధికారులు సిసి రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విచ్చేయడంతో ఆమెకు రాచానపల్లి ఎంఆర్‌పిఎస్ నాయకుడు రమణ స్థానిక నాయకులతో కలసి పుష్ప గుచ్చాం అందజేసి స్వాగతం పలికారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఉచిత వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి కళ్యాణమండపంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు తెలుగు యువత అధ్యక్షులు అన్నేరి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లబించింది,ఈ వైద్యశిబిరం కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులచే గుండెకు సంబందిచిన వైద్య పరిక్షలు నిర్వహించారు.ఈ శిబిరానికి 65 మంది గుండెజబ్బుల వ్యాదులతో బాదపడే రోగులు హాజరైనారు.వారికి వైద్య పరిక్షలు నిర్వహించి అవసరమున్న 10 మంది రోగులకు సంట్ వేయాలని వైద్యులు సూసించారు.ఇతరులకు గుండెకు సంబందించి వైద్య పరిక్షలు నిర్వహించి మాత్రల్లను పంపిణీచేశారు.

## దేవరా మా దేవునికే అడ్డం మా....జాతికే అవమానం

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



అంబేద్కర్ విగ్రహానికి అడ్డంగా కట్టిన కటౌట్లు

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అడ్డంగా కటౌట్లు కట్టడం చాలా బాదాకరం అవమానమని వైఎస్ఆర్ పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనరు వరికూటి కాటమయ్య ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ అంబేద్కర్ విగ్రహానికి అడ్డంగా సినిమా కటౌట్లు కట్టడం యావత్ ప్రపంచానికే అవమానంగా భావిస్తున్న బహుజనులకు అంతా అవమానం జరిగినట్లు బావిస్తున్నారు.ఒక సినిమా హీరో దేవరా సినిమా కటౌట్లు ఏర్పాటు చేయడంవల్ల చాలమంది మనోబావాలు దెబ్బతినేలా చేయడం బాదకరం,కటౌట్లు పెట్టుకోవడానికి ఇక్కడతప్ప మరెక్కడా స్థలం కనిపీయలేదా, దళిత ప్రజా సంఘూలు తీవ్రంగా ఖండిస్తున్నాం.సంబందిత రెవెన్యూ,పోలీసు అదికారులు స్పందించి కటౌట్లను తొలగించాలని దళిత ప్రజాసంఘూలు,విద్యార్థి సంఘూలు తెలిజేస్తున్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**




గ్రామాల్లో చేపట్టిన స్వచ్చతా హీ సేవాకార్యక్రమాలు

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ అని మండల ఈఓఆర్డి దామెదరమ్మ అన్నారు. శనివారం బుక్క రాయసముద్రం మండల పరిదిలోని అన్ని గ్రామ పంచాయితీ యందు స్వచ్చతా హీ సేవా 2024 కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాల్లో మాస్ క్లీనింగ్ పారిశుద్య కార్యక్రమాలు చేపట్టారు.పలు అంశాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. పారిశుద్య కార్మికులకు రక్షణ పరికరాలు కిట్స్ అందజేయడం సరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి అదికారులు,పంచాయితీ కార్యదర్శిలు, ప్రజాప్రతినిదులు, స్వయం సహాయక సంఘూలు,ఆరోగ్య సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతహి సేవా కార్యక్రమం




స్వచ్చతహి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) అనంతపురం ఎన్ఎస్ఎస్ విభాగ ఆధ్వర్యంలో కళాశాలలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏసిఆర్ దివాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్ సమాజంలోని అపరిశుభ్రతను తొలగించి స్వచ్ఛమైనటువంటి భారత నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓలు డాక్టర్ ఎం.బాలాజీనాయక్, డాక్టర్ విజయ లక్ష్మి, డాక్టర్ సోమశేఖర్, శ్రీనివాసులు, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రామకృష్ణ, విష్ణు ప్రియ, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు. ఈ స్వచ్ఛతహి కార్యక్రమాన్ని అక్టోబర్ 2 వరకు కొనసాగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అనేక రకాలైనటువంటి కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతుంది.

## గాజుల నారాయణస్వామి సేవలు చిరస్మరణీయం

-జయంతిసభలో విజిలెన్స్ ఎస్‌పి మునిరామయ్య, అడిషనల్ ఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు



సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
జిల్లా నాటక రంగానికి గాజుల నారాయణస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని విజిలెన్స్ ఎస్‌పి మునిరామయ్య, అడిషనల్ ఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం రాత్రి దివంగత ప్రసిద్ధ కళాకారుడు గాజుల నారాయణస్వామి 80వ జయంతిని అనంత రంగస్థల కళాకారులు ఘనంగా నిర్వహించారు. స్థానిక లలిత కళాపరిషత్‌లో వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వారితో పాటు ఎల్‌కెపి పద్మజ, సీనియర్ నటుడు సంగాల నారాయణస్వామి, తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నంది నాటకోత్సవాలకు సంసిద్ధమైన శకుని నాటకాన్ని నటీనటులు అద్భుతంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య సుధాకర్‌బాబు, నారాయణస్వామి సతీమణి రామలక్ష్మితో పాటు పలువురు నటీనటులు ఎల్‌కెపి సిబ్బంది నారాయణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి బాధ్యతలు స్వీకరణ

శుభాకాంక్షలు తెలియజేసిన డీఆర్, సబ్ రిజిస్ట్రార్లు, ఉద్యోగులు







నూతన డిఐజికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న డీఆర్ భార్గవ్, సబ్ రిజిస్ట్రార్ శామీర్, ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్ టి.జిరెడ్డి

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
ఉమ్మడి అనంతపురం జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజిగా పి.విజయలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డిఐజి మాధవిని వేలూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆ స్థానంలోకి విజయనగరం జిల్లాలో పనిచేస్తున్న డిఐజి.విజయలక్ష్మిని ఉమ్మడి అనంతపురం జిల్లా డిఐజిగా బదిలీ చేస్తూ ప్రభుత్వం తాజాగా జీవోను విడుదల చేసింది. నూతన డిఐజి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అనంతపురం డీఆర్ జి.భార్గవ్, రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శామీర్ (గుంతకల్లు సబ్ రిజిస్ట్రార్), పలువురు సబ్ రిజిస్ట్రార్లు, అనంతపురం రూరల్ ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్ టి.జి.రెడ్డి, పలువురు ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన డిఐజి వార్తతో మాట్లాడుతూ...తనది హైదరాబాద్ అని, తాను 1990లో ఏపిపిఎస్‌సి పరీక్ష రాసి ఉద్యోగానికి ఎంపికై హైదరాబాద్‌లోని రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజి కార్యాలయంలో ఉద్యోగంలో చేరానన్నారు. దాదాపు 11 సంవత్సరాలు అక్కడే పనిచేశానని, 2000 సంవత్సరంలో లో సబ్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొంది కాకినాడ జిల్లాలో ఆడిట్-చిట్స్ రిజిస్ట్రార్‌గా 2014 వరకు పనిచేశానన్నారు. ఆ తర్వాత 2014లో డిఐజిగా పదోన్నతి పొంది ఒంగోలు జిల్లాకు బదిలీ అయ్యానని, అక్కడ 2022 వరకు పనిచేశానన్నారు. ఆ తర్వాత విజయనగరం జిల్లాకు బదిలీ అయ్యానని, అక్కడ పనిచేస్తున్న సమయంలోనే ప్రభుత్వం తాజాగా నిర్వహించిన ఉద్యోగుల బదిలీల్లో అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యానన్నారు. తనకు ఇంకా ఐదేళ్లకుపైగా సర్వీసు ఉందన్నారు. తాను ఆడిట్ సబ్ రిజిస్ట్రార్, చిట్స్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన సమయంలో రెండు ఉత్తమ అవార్డులు వచ్చాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని డీఆర్‌లు, సబ్ రిజిస్ట్రార్లు, ఇతర ఉద్యోగులు అంతా కలిసి మెలిసిగా బాగా పనిచేసి ప్రభుత్వం జిల్లాకు ఇచ్చిన రెవెన్యూ టార్గెన్‌ను సాధించే దిశగా ముందుకెళ్తామన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగులకు, క్రయ, విక్రయదారులకు మౌళిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రికార్డు రూములు నిర్మించడానికి కూడా చర్యలు తీసుకుంటామన్నారు. తాజాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పోడియంలు తొలగించామని, పారదర్శకంగా రిజిస్ట్రేషన్ శాఖ సేవలు అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలోని రిజిస్ట్రేషన్ శాఖ పరిస్థితులపై అవగాహన పెంచుకొని ముందుకెళ్తామన్నారు. ఇక నుంచి రిజిస్ట్రేషన్ శాఖపై ఏ ఒక్క ఆరోపణ కూడా రాకుండా విధులు నిర్వర్తిస్తామని, అందుకు ఉమ్మడి జిల్లాలోని డీఆర్‌లు, సబ్ రిజిస్ట్రార్లు, ఇతర ఉద్యోగులు, ప్రజలు కూడా తనకు సహకరించాలని కోరారు.

## ....అభివృద్ధి దిశగా తీర్చిదిద్దుతాం

**మొదటిపేజీ తరువాయి...**గురి అవుతున్నారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించే దిశగా సుమారు రూ.1.80 కోట్ల వ్యయంతో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మంజూరు అయిన లెగసి వేస్ట్ క్లియరెన్సు మిషన్ ద్వారా అక్టోబర్ మాసాంతంలోగాని, నవంబర్-15లోగా 25 సంవత్సరాలుగా పేరుకు పోయిన డంపింగ్ యార్డులోని చెత్తను పూర్తిగా క్లియర్ చేస్తామన్నారు. డంపింగ్ యార్డును పూర్తిగా తొలగించడం వలన సమీపంలో నివాసాలు ఉన్న ప్రజలకు కాలుష్యం లేని మంచి గాలిని అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో మున్సిపాలిటీలో మెరుగైన డ్రైనేజీలను నిర్మించేందుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణం కూడా చేపట్టి, నూతనంగా మున్సిపల్ కార్యాలయాన్ని కూడా నిర్మించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని బళ్లారి రోడ్డులో ఉన్న ఫారెస్టు ప్రాంతంలో నగర వనాన్ని అభివృద్ధి చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వంశీ,మున్సిపల్ సిబ్బందితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్లు వై.పి.రమేష్, బిక్కి రామలక్ష్మి గోవిందప్ప, మున్సిపల్ కౌన్సిలర్లు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ముప్పూరి దేవరాజ్,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిక్కీ భుయ్ మెరుపులు

**మొదటిపేజీ తరువాయి...**ఆట ముగిసే సమయానికి ఇండియా జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కోల్పోయి 244 పరుగులు చేసింది.ఇండియా బీ బౌలర్లు ముకేష్ కుమార్ 3,నవదీప్ శైనీ 2 వికెట్లు తీసుకున్నారు.ఓవర్‌నైట్ స్కోర్ 210/6తో ప్రారంభించిన ఇండియా బీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 282 పరుగులకు ఆలౌట్ అయి ్యంది.జట్టులో వాషింగ్‌టన్ సుదర్ 82 (7 ఫోర్లు,ఒక సిక్స్) పరుగులు చేశాడు.ఇండియా డీ జట్టు బౌలర్లు సౌరబ్ కుమార్ 5,అర్షదీప సింగ్ 3,ఆదిత్య తాఖరె 2 వికెట్లు తీసుకున్నారు.ప్రస్తుతం ఇండియా డీ జట్టు 311 పరుగుల ఆధిక్యంలో ఉంది.

**ఆకట్టుకున్న పరాగ్,శాశ్వత్ రావత్: ఇండియా ఏ 270(6):**
ఇండియా ఏ క్రీడాకారులు రియాన్ పరాగ్,శాశ్వత్ రావత్ అర్థ సెంచరీలతో ఆకట్టుకున్నారు.రియాన్ పరాగ్ 101 బంతుల్లో 5 ఫోర్లు,ఒక సిక్స్ సహాయంతో 53 పరుగులు చేశాడు.కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 34,కుమార్ కుషగ్ర 40 పరుగులు చేశారు.ఇండియా ఏ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు కోల్పోయి 270 పరుగులు చేసింది.ఇండియా సీ జట్టు బౌలర్లు అన్షుల్ కాంబోజ్,గౌరవ్ కుమార్,మనవ్ సుతార్ చేరో రెండు వికెట్లు తీసుకున్నారు.ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఓవర్‌నైట్ స్కోర్ 216/7తో ప్రారంభించి 71 ఓవర్లలో 234 పరుగులకు ఆలౌట్ అయ్యింది.అభిషేక్ పోరెల్ 82 పరుగులు చేశాడు.ఇండియా ఏ బౌలర్లు అవేష్ ఖాన్,అకీబ్ ఖాన్ చెరో మూడు వికెట్లు తీసుకున్నారు.ప్రస్తుతం ఇండియా ఏ జట్టు 333 పరుగుల ఆధిక్యంలో ఉంది.

## కానిస్టేబుల్ నోటిఫికేషన్‌ను పూర్తి చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
సుప్రీం కోర్టులో వేసిన హోంగార్డు రిజర్వేషన్‌కు సంబంధించి కేసు తక్షణమే పరిష్కారం చేయాలని, రెండు సంవత్సరాల నుంచిపెండింగ్‌లో ఉన్న కానిస్టేబుల్ నోటిఫికేషన్‌ను పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్ర ధాన కార్యదర్శి హోతూరు పరమేష్, జిల్లా అధ్యక్షులు సిద్దు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నూరుల్లా ఎ స్ఎఫ్ఐ పట్టణ నాయకులు భీమేష్, సోము, గణేష్, సాయిలు పే ర్కొన్నారు. ఈ సందర్భంగా టవర్‌క్లాక్ నుంచి కలెక్టర్‌కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఉద్యోగాలకు ఎంపికైన మాకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశ్యారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

కె.రత్నమ్మ అను నేను హిందూపురం పట్టణంలో సర్వే నెం. 407-1 నందు నా ఆస్తికి సంబంధించిన పత్రాలు ఎక్కడో మిస్సింగ్ అయ్యాయి. ఎవరికైనా దొరికిన యెడల దయచేసి నా నెంబరు 8310024790కు కాల్ చేయండి.

04ATP13_04ATP13.qxd 21-09-2024 PM 11:38 Page 1



## ఇచ్చినమాట నిలబెట్టుకొన్న కూటమి ప్రభుత్వం

### -ఎంఎల్ఎ అమిలినేని సురేంద్రబాబు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంయల్ఎ సురేంద్రబాబు

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త,**
ఇచ్చినమాట నిలబెట్టుకొన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని కళ్యాణదుర్గం ఎంయల్ఎ అమిలినేని సురేంద్రబాబు అన్నారు. మండంలోని సంతే కొండాపురం గ్రామ పంచాయితీలో సర్పంచ్ మల్లెల వనిత అధ్యక్షతన కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా వందరోజుల పాలనపై ప్రజల్లోకి వెళ్ళాలన్న పార్టీ అదేశాలమేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అథిదిగా హాజరైన ఎంయల్ఎకు నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు అనంతరం పలువురు మాట్లాడుతూ 100 రోజుల పాలనలో ప్రజలు సంతోంగా వున్నారని అన్నారు. అనంతరం ఎంయల్ఎ మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం అవ్వతాతల ఫెన్షన్ 3000 వున్నాదాన్ని నాలుగువేలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందని అన్నారు. వైసీపి 5 సంవత్సరాలపాలనలో 2000 వున్న ఫెన్షన్‌ను 3000 చేయడానికి 5 సంవత్సరాలు పట్టిందని కూటమి ప్రభుత్వం ఇచ్చినహామి మేరకు ప్రభుత్వం ఏర్పడక ముందు నుండి రెండునెలల ఫెన్షన్‌ను కలుపుకోని ఫెన్షన్‌దారులకు అందించిందని అన్నారు. సూపర్‌సిక్స్ పథకాలలో భాగంగా దీపావళినుండి ఉచిత సిలెండర్ పథకాంను అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు 1500 మూడు నెలల్లో అమలు అయ్యేలా ప్రణాలిక సిద్ధం చేస్తున్నారని అన్నారు గత నప్రభుత్వంలో చేసిన తప్పులకు అర్థికపరిస్థితి క్షీణించిందని అర్థికవనరులు సమకూర్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరలోనే కూట మి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గ్రామాలలో సీసిరోడ్లు వేయడానికి ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లోనే నిధులు మంజూరు చేశారని అన్నారు గత ప్రభుత్వంలో పంఛాయితీలకు నిధులులేకగ్రామాల అభివృద్ధి జరగలేదని అన్నారు. నేను ఇచ్చినమాట ప్రకారం భైరవానితిప్ప ప్రాజెక్టుకు సాగునీరు అందించే కార్యక్రమంను రెండున్నర సంవత్సరాలలో పూర్తిచేస్తానని భూమికోల్పోయిన రైతులకు పరిహారం అందించిన తరువాత పనులు చేపడతానని రైతులు స్వచ్ఛందంగా భూముల్లో కాలువ తవ్వడానికి ఒప్పుకుంటున్నారని అయినప్పటికి పరిహారం అందించాకే పనులు చేపడతానని అన్నారు. వైసీపి ప్రభుత్వం జగన్ తిరుమలలో లడ్డు వియంలో ప్రజలకు కలియూగదైవం అయినటువంటి శ్రీ వెకటేశ్వరస్వామి లడ్డును పశువులకొవ్వుతో తయారుచేయించి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని అన్నారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్‌లతో కలిసి టీతాగారు వారిని సన్మానించారు వారిసేవలు ప్రజలకు అవసరంఅని అన్నారు అనంతరం సుగేపల్లికి చెందిన సురేంద్ర విజయవాడ వరదబాదితులు సహాయార్థం 10వేలు అందించారు. అనంతరం రైతులకు ప్రత్యన్మయ పంటల సాగుకు ఉలవలు రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో మహశీల్దార్ సుమతి, ఎంపిడీఓ దాసానాయక్, ఈఓపిఅర్‌డి వెంకట్‌నాయుడు, ఏఓ సరిత, ఏపిఓ రాజ్యలక్ష్మీ, జడ్‌పిటీసి ప్రభావతమ్మ, యంఈఓ ఓబుళపలి, కన్వినర్ పాలబండ్ల శ్రీరాములు, మాజి కన్వినర్‌లు వెంకటేశులు, రాయల మంజునాథ, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సందీప్, మాజిసర్పంచ్ తిమ్మప్పచౌదరి, మల్లికార్జున, సుబాన్, వన్నూరుస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు అంకే ఓబుళే, నాగరాజు, నీలాస్వామి, కురుగౌడ, తదితరులు కార్యకర్తలు, నాయకులు పాల్గోన్నారు.

## అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రభుత్వ భూములు, సహజ వనరులను దోపిడిచేశారు

### - చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు - ఎమ్మెల్యే కందికుంట



చాయ్‌పై చర్చలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రభుత్వ భూములు, సహజ వనరులను వైసీపీ నేతలు దోపిడి చేశారని క దిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం పట్టణంలోని వలి సాబ్ రోడ్డులో తజ్మూల్ హోటల్‌లో చాయ్‌పై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారాన్ని అడ్డం పెట్టుకుని సహజ వనరులను దోపిడిచేసి ప్రభుత్వ భూములను కాజేసిన వైసీపీ నేతలు తప్పించుకోలేరని వచ్చే రోజుల్లో జైలు పాలు అవుతారని స్పష్టం చేశారు. దమ్ము, ధైర్యం నిజాయితీ ఉంటే పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోవాలని, ప్రజా జీవితంలో పారిపోవద్దన్నారు. క్రిస్టియన్ ఆస్తుల్లో దొంగ పత్రాలను సృష్టించి సాక్షాలు వేసిన నాయకులు త్వరలోనే జైలుపాలు అవుతారన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపడుతాం. అక్కడ కేసులని తేలితే మీ కాళ్ల కింద దూరి బహిరంగ క్షమాపణ కోరుతానని సవాల్ విసిరారు. ప్రజలకు సమాధానం చెప్పలేని వారు సభ్య సమాజంలో ఉండటానికి అర్హులు కారని ఇప్పటికైనా వైసీపీ నాయకులు తమ అక్రమాలకు ఫుల్ స్టాప్ పెట్టాలన్నారు. అలాగే కదిరి నియోజకవర్గంలో కదిరి, గాండ్లపెంట, ఎన్‌పి కుంట రహదారుల నిర్మాణం, మూడు నెలల కాలంలో పూర్తి చేస్తామని మాట ఇచ్చామని, మాటకు క ట్టుబడి త్వరలోనే పనులను పూర్తి చేసి రహదారులను అందుబాటులోకి తెస్తామన్నారు. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా చెర్లోపల్లిరిజర్వాయర్‌కు రావాల్సిన నీరు గత ప్రభుత్వంలో రాలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకుని హంద్రీనీవా బ్రాంచ్ కెనాల్ జీడిపల్లిరిజర్వాయర్ నుంచి కుప్పం వరకు కాలువలను వెడల్పు చేసి అదనపు నీరు విడుదలచేసి చెర్లోపల్లిరిజర్వాయర్‌కు కేటాయించిన మొత్తాన్ని రెండు నెలల కాలంలో తీసుకొస్తామన్నారు. మెయిన్ బ్రాంచ్ కెనాల్ గత గడిచిన ప్రభుత్వంలో ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించకుండా, పనులను కూడా పూర్తి చేయకుండా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. తలుపుల, ఎన్‌పికుంట, గాండ్లపెంట మండలాలకు సాగు, తాగునీరు అందిస్తామని వచ్చే రోజుల్లో మెయిన్ బ్రాంచ్‌కెనాల్‌కు నీటిని తెచ్చే కార్యక్రమాన్ని కూడా శ్రీకారం చుట్టామన్నారు. పెండింగ్ బిల్లుల విషయంలో ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కాంట్రాక్టర్లు మాట్లాడామని, బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో పనులు కూడా మొదలు పెట్టామన్నారు. కదిరి–హిందూపురం రహదారిలో 2014, 2019 టీడీపీ ప్రభుత్వంలో మైనార్టీ విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలను రూ.18 కోట్ల నిధులతో చేపట్టామని పాఠశాల కూడా అర్థాంతరంగా ఆగిందని, రెసిడెన్షియల్ పాఠశాలతోపాటు పాలిటెక్నిక్ పాఠశాలకు కూడా నిధులు విడుదలయ్యాయని, వాటిని కూడా పూర్తి చేసి పేద మ ఐనార్టీ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపాలిటీలు అపరిశుభ్రత కారణంగా కాలువల పూడిక తీత అన్ని రకాల పారిశుద్ధ పనులను చేయిస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ లేఔట్లను తొలగిస్తున్నామన్నారు. మున్సిపాలిటీలో 36 వార్డుల్లో మౌలిక సదుపాయాలతోపాటు భవిష్యత్తులో అభివృద్ధి అయ్యే ప్రాంతాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయడానికి దూర దృష్టితో ముందుకు పోతున్నామని వివరించారు. ఎవరిపైనా ఎలాంటి క క్ష సాధింపులు లేవని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లే ఔట్లు వేస్తే మాత్రం ఎంతటి వారైనా చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే భవితకు బంగారు బాట



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింధూర

**మొదటిపేజి తరువాయి...** విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలో జడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణంలో రూ కోటి 14లక్షల 50 వేల నిధులతో నూతనంగా నిర్మించిన కళాశాల భవనాలను శనివారం ఎమ్మెల్యే, ఎంపీ, మాజీ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సింధూరరెడ్డి మాట్లాడుతూ....మంచి విద్యను నేర్చుకుని ప్రయోజకులు అయినప్పుడే ప్రతి ఒక్కరికి సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. నాటి రాష్ట్రపతి డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం చిన్ననాటి నుంచే చదువుపై అసక్తి పెంచకుని భారత అంతరిక్ష పరిశోధన సంస్థలో ప్రధాన శాస్త్రవేత్త అయ్యాడన్నారు. దీంతో దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి భారత రాష్ట్రపతిగా సముచిత స్థానం కల్పించిదన్నారు. కేవలం విద్య ద్వారానే ఇది సాధ్యం అయిందని ప్రతి ఒక్కరు బాగా చుదువుకుని ప్రయోజకులు కావాలని సూచించారు. పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధి మాట్లాడుతూ.... తాము చదువుకునే సమయంలో ఎన్నో కిలోమీటర్లు నడుచుకుంటూ పాఠశాలలకు వెళ్లేవారమన్నారు. నేడు అలాంటి ఇబ్బందులు పడకుండా పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ..... తాను ఈ స్థాయికి ఎదగటానికి చదువే కారణం అన్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతం నుంచి నడుచుకుంటు వెళ్లి పాఠాలు నేర్చుకున్నానన్నారు. ఎక్కడో సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా అహాల్లాదకర వాతావరణంలో విశాలమైదానంలో ప్రభుత్వం జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధాశక్తులతో చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు.

**విద్యార్థుల్లో నాణ్యతా ప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి - పల్లె :** విద్యార్థుల్లో నాణ్యతా ప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలనా నరు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు అడ్మిషన్లుకు పోటీపడేలా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి పర్వీన్‌భాను, డీఈఓ మీనాక్షి, జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్, మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, న్యాయవాది రాజశేఖర్, టిడిపి నాయకులు తుమ్మల మహబూబ్ బాష, పీట్ల సుధాకర్, నిజాం, జౌళి బాబా, ఎస్ఎంసీ ఛైర్మెన్ శ్రీనివాసులు, రామా నాయుడు, జెరిపిటి అంజినప్ప, డాక్టర్ జాకీర్ అహ్మద్, మండోజి ఆరీఫ్‌ఖాన్, షాను, సాదీ నాగరాజు, మాజీ సర్పంచ్ నరసింహులు, మస్తానమ్మ, అఖిలా, జ్యోతి, పాలమ్మ, జెరిపిటి ప్రసాద్, బడిశం రామాంజినేయులు, చంద్రాయుడు, డీలర్ గంగాద్రి, సంగాల శ్రీనివాసులు, బడిశం సురేష్, దారా శ్రీనివాసులు, ఎంపీటిసి శ్రీనివాసులు, డ్రైవర్ చంద్ర, కరుణాకర్‌రెడ్డి, ఇర్షాద్, షమూన్, ఆనంద్‌రెడ్డి, అనీల్, పీట్ల మనోహర్, బిజెపి మండల పార్టీ కన్వీనర్ రంగారెడ్డి, ఆశ్వర్థప్ప, నాగప్ప జనసేన నాయకులు సిపి టివి శంకర్ పాల్గొన్నారు.

## భూకబ్జాదారుల ఆటలు సాగనివ్వం...ఎమ్మెల్యే కాలవ



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**
పట్టణంలో భూకబ్జాదారుల ఆటలు సాగనివ్వమని, ప్రభుత్వ స్థలాలను పరిరక్షిస్తామని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని 7వ వార్డులో ఆయన పర్యటించారు. పొట్టి శ్రీరాములు పాఠశాల వెనుకవైపు రోడ్డు స్థలం ఆక్రమణ చేస్తున్నారని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రోడ్డు ఆక్రమణ చేస్తూ ప్లాట్ వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డిని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ నకిలీ పట్టాలు, రిజిస్ట్రేషన్లు చేసుకుని ఈ స్థలాలు మావంటూ వస్తున్నారని, ప్రజలనుండి తమకుఫిర్యాదులు అందుతున్నాయని వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాల జోలికి వచ్చినా, మున్సిపాలిటి స్థలాలను ఆక్రమించాలని చూసినా, నకిలీ పత్రాలు సృష్టించినా ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఏ పార్టీ వారైనా అధికారులు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు టంకశాల హనుమంతు, పొరాళ్ల పురుషోత్తం, పలువురు టిడిపి మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో ప్రజలకు భరోసా...ఎమ్మెల్యే శావణీశ్రీ




సమావేశంలో మాట్లడుతున్న ఎమ్మెల్యే బండారుశ్రావణీశ్రీ

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 21 ప్రబాతవార్త**
కూటమి ప్రభుత్వంతో ప్రజలకు భరోసా కల్పించామని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. శనివారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని సంజీవపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ గత వైసీపీ ప్రభుత్వం అంధకారం పాలన అందించింది వాటి నుండి కూటమి ప్రభుత్వం వెలుగులోకి రాష్ట్రాన్ని తెచ్చిందన్నారు. 100 రోజుల పరిపాలన కూటమి ప్రభుత్వం ప్రజల్లో భరోసా కల్పించింది. త్వరలోనే నియోజకవర్గంలో యువతకోసం జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రూ, 4500 కోట్లు మంజూరుచేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు, కెకె అగ్రహారం, సంజీవపురం గ్రామానికి 15లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రం తరుపున ఏర్పాటుచేసిన పౌష్ఠకాహారం స్టాల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీపీ దాసరి సునీత, ఉసీడిఎస్ పిడి శ్రీదేవి, టిడిపి నాయకులు పసుపుల హనుమంతురెడ్డి, బుల్లే నారాయణస్వామి, గోవిందురెడ్డి, రామలింగారెడ్డి, అగ్రహారం జూటూరు సంజప్ప, తోపాటు పలువురు టిడిపి నాయకులు, ప్రభుత్వ అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభంలోనూ రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### - ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్

**మొదటిపేజి తరువాయి...** మూడు నెలల బకాయిలను కలిపి మొత్తం 7 వేల రూపాయలను లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్లి అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుం దన్నారు. రైతులకు గుదిబండగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారన్నారు. పేదవాడికి ఐదు రూపాయలకే అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసివేస్తే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సత్వరం మళ్లీ అన్న క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. 1వతేదీ ఆదివారం వస్తే అవ్వతాతలు ఇబ్బందులు పడకూడదని ఒకరోజు ముందుగానే ఫించన్లు పంపిణీ చేసిన చరిత్ర భారతదేశంలో ఎక్కడా లేదని ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వమే అమలు చేసిందని ఈ విషయాన్ని గర్వంగా చెపుబుతున్నానన్నారు. నిరుద్యోగుల కోసంనమెగా డిఎస్‌సి ప్రకటన, అనేక మంది పేదల ఆకలి తీర్చుస్తున్న అన్న క్యాంటీన్ల ఏర్పాటు జరిగిందన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి ఆదుకున్నామని ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల్లో ముఖ్యమంత్రి బాధితులను ఆదుకోవడంలో ఎనలేని కృషి చేశారన్నారు. వరద బాధితులకు సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు చేపడుతోందన్నారు. రాష్ట్ర ఖజానాను జగన్‌రెడ్డి దివాలా తీయించినా వంద రోజుల్లోనే వందశాతంపైగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేసి చూపించారన్నారు. దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అన్ని రంగాల్లో అగ్రగామిలో నిలిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగుతోందన్నా.రు. అధికారులు, కూటమి నేతలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీతబాయి, ఎంపిడిఒ శ్రీనివాసులు, జెడ్‌పిటిసి వసల్లి హనుమంతు, ఎంపిపి కరణం పుష్పవతి, సర్పంచు తాసి సుశీల, తేదేపా మండల కన్వీనర్ బీడీ మారయ్య, మండల నాయకులు సినిమా రామాంజినేయులు, హనుమంతు, భీమలింగ, శ్రీనివాసులు, తిమ్మరాజు, సర్పంచు చంద్ర, తిప్పరెడ్డి, జనార్థన్‌నాయుడు, ఎర్రిస్వామినాయుడు, బండి పాపారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లో ఏం చేశామో.. రాప్తాడుకు రండి చూపిస్తాం..

### - ప్రకాష్‌రెడ్డి, ఓ పత్రికకు ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో**
వందరోజుల్లో రాప్తాడు నియోజకవర్గానికి ఏం చేశారంటూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, ఓ పత్రిక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, రాప్తాడుకు రండి ఏం చేశామో చూపిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్ విసిరారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె అనంతపురంరూరల్ మండల పరిధిలో పర్యటించారు. కురుగుంట్ల, పాపంపేట, కక్కలపల్లి కాలనీ, ఆకుతోటపల్లి తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి వంద రోజుల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని వివరించారు. సిసి రోడ్ల నిరా్మణానికి అనంతపురం రూరల్ మండలానికి 5.50 కోట్లు మంజూరు కాగా, కురుగుంట్ల కాలనీ, పాపంపేట, కక్కలపల్లి, ఆకుతోటపల్లి పంచాయితీలలో 3.25 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వందరోజుల్లో కేవలం సిసి రోడ్లకోసం నియోజకవర్గానికి 25 కోట్లు తీసుకొస్తే.. దానిపై విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు. అసలు ప్రకాష్‌రెడ్డి ఏ రోజైనా అభివృద్ధి గురించి ఆలోచిస్తే కదా అంటూ విమర్శలు చేశారు. లక్ష ఎకరాలకు నీరు ఇస్తామని, పేరూరు డ్యాంకు ఉన్న గేట్లు విరగొట్టారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక గేట్లను పటిష్ట పరిచే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంకా రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని సునీత అన్నారు. ఈ సందర్భంగా నేటి పరిటాల శ్రీరామ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కురుగుంట కాలనీలో ఎన్‌డిఎ శ్రేణుల మధ్య కేక్ కట్ చేయడం జరిగింది.

## వంద రోజుల్లో అద్భుతమైన పాలన అందించిన ఘనత చంద్రబాబుదే

### - గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



సమావేశంలో మాట్లాడుతున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను సన్మానిస్తున్న మెప్మా టిఎంసి, ఆర్పీలు

**పామిడి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
వంద రోజుల్లో అద్భుతమైన పాలనను అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కొనియాడారు. పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డు సచివాలయ సమీపంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి కావడంతో శనివారం ఇది మన మంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహజంచారు. ఈ సందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ.. క్లిష్ట పరిస్థితుల్లో కూడా కేవలం వంద రోజుల్లోనే ప్రజలకు అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలను అందించామన్నారు. పెన్షన్ల పెంపు, మెగా డిఎస్సీ ద్వారా ఉద్యోగాల కల్పనకు గ్రీన్ సిగ్నల్, అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రదు దచేస్తూనే రైతాంగాన్ని, మహిళలను ఆదుకోవడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలుపుకునే దిశగా అడుగులు వేస్తోందన్నారు. దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఆశీస్సులతో గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఈ క్రమంలో వరదతో ముంపుకు గురైన విజయవాడ నగరాన్ని యధావిధిగా తీర్చి దిద్దుతూ నేరుగా ప్రజలను కలుస్తూ వారికి అండగా నిలవటమే అందుకు నిదర్శనం అన్నారు. అనంతరం విజయవాడ ముంపు ప్రాంతాల్లో సేవలందించి శానిటేషన్ సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులను అందించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారిని అభినందించారు. అంతకు ముందు మెప్మా టిఎంసీ చంద్రశేఖర్ ఆర్పిలు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అప్పాజీ, తహశీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపిడిఓ ప్రభాకర్, ఈఓఆర్డి శశికళ, మండల వ్యవసాయ అధికారిణజ లీనా వసుంధర, ఐకెపి ఏపిఎం అరుణ, రామలింగ, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, నాయకులు ఆర్‌ఆర్. రమేష్, క త్రిమల ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాసరెడ్డి, కాయల మహేష్, పాళ్యం నారాయణస్వామి, గౌసుపీర, రాజేష్‌నాయక్, వడ్డే ఆనంద్, బొమ్మామోహన్, జనసేన పార్టీ మ ండల అధ్యక్షులు ధనుంజయ, బిజెపి శ్రేణులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమంతోనే వంద రోజులపాలన



ప్రతి గడపగడపలో ప్రజలకు కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



శ్రీనిధి సంఘం సభ్యులకు 3.23 లక్షల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన ఎంతో అభివృద్ధి దిశగా ఎన్నో అడుగులు వేసిందని వంద రోజులపాలన రాష్ట్రంలో జరుగుతున్నదని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. రొళ్ల మండల పరిధి లోని హొట్టెబెట్ట గ్రామంలో ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలతో 100 రోజుల పరిపాలన గురించి ప్రజలకు తెలియజేశ్వారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి మాట్లాడుతూ.. వంద రోజుల్లో పింఛన్లు రూ.4వేలకు పెంపు, మెగా డిఎస్సీ ప్రకటన, పేదలకు ఆకలితీర్చేందుకు అన్నా క్యాంటీన్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి పథకం ఏర్పాటు తదితర ఎన్నో ప్రజా ప్రయోగ కార్యక్రమాలు ప్రవేశ పెట్టారన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో పంచాయితీలకు ఒక్క రూపాయి ఇవ్వకపోవడంతో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం చేశారన్నారు. రొళ్ల మండలంలో శ్రీనిధి సంఘం వారికి 365 సభ్యులకు మూడు కోట్ల 23 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఉన్నతి సంఘం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు వడ్డీలేని 50 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మండల కన్వీనర్ దాసిరెడ్డి, కార్యదర్శి ఈరన్న, గురుమూర్తి స్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ భరత్, సిద్దగంగప్ప, కృష్ణమూర్తి, రామకృష్ణ, కిష్టప్ప, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ప్రజలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## వంద రోజులకే మీరొద్దు బాబు అంటున్న ప్రజలు

**మొదటిపేజి తరువాయి...**లేకున్నా తమిళనాడులో 8 మెడికల్ కాలేజీలకు 400 ఎంబిబిఎస్ సీట్లు తెచ్చుకున్నారని, రాష్ట్రంలో జగన్ నిర్మించిన పక్కా భవనాలు ఉన్నప్పటికీ 700 సీట్లు చంద్రబాబు నిర్వాకం వల్ల విద్యార్థులు నష్టపోయే పరిస్థితి కల్పించారని విమర్శించారు. వైద్యాన్ని వైద్య విద్యను వ్యాపారంగా మార్చి సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, సంపదనంతా తీసుకెళ్లి అమరావతి మునిగినా ప్రపంచ బ్యాంకు వద్దంటున్నా అక్కడే నిర్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టలేదని బడ్జెట్ ్రవేశ పెడితే సంక్షేమ పథకాలకు బడ్జెట్ కేటాయించాల్సి వస్తుందన్న భావనతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టిడిపికి 90 రూపాయలకు మద్యాన్ని తీసుకొస్తున్నామని చెబుతున్నారని, ప్రజా హితం కోసం అయితే ఆ మధ్యానికి ఎన్టీఆర్ పేరు పెట్టాలని సూచించారు. పవన్ కళ్యాన్ పత్తా లేడని లోకేష్ తన వ్యవహారాల్లో బిజీగా ఉన్నారని, హత్యలు, మహిళలపై అరాచకాలు వంద రోజులపాలనలోనే పెరిగిపోయాయని విమర్శించారు. చంద్రబాబునాయుడు ఫెల్యూర్ సీఎంగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే జగన్‌ను ఎదుర్కొనలేక తిరుపతి లడ్డు ప్రాసెస్థం తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. సమావేశంలో జగన్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు నీరుగంటి నారాయణరెడ్డి, రాప్తాడు మండల కన్వీనర్ జూటూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో "స్వచ్ఛత హీ సేవ' ' విప్లవంలా అమలు చేయాలి

**మొదటిపేజి తరువాయి...**పట్ల స్వభావంలోను, సంస్కారంలోను మార్పు రావాలన్నారు. పరిసరాల పరిశుభ్రత వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం ఉంటుందన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు, పారిశుధ్య కార్మికులకు ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అక్టోబర్ 2వ తేది వరకు గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల ఒక రోజు కలెక్టరేట్ నందు ఈ కార్యక్రమాలు నిర్వహిద్దామని అధికారులకు సూచించారు. ఈ నెల 20వ తేది నుండి ఆరు రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రగతిని ప్రతి ఇంటికి చేరవేయడమే ఇది మంచి ప్రభుత్వం యొక్క ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపి, ఎమ్మెల్సీలు ,సచివాలయాల అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకారంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.